## స్థాయీ సంఘ సాధారణ సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను **ది.24-04-2015 శుక్రవారము ఉదయం గం.10.30ని.లకు** విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున, సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము,
విజయవాడ, తేది: 18-04-2015.

సెక్రటరీ (FAC),
విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎ జెం డా

1/38 - ది.04-04-2015 శనివారము జరిగిన స్థాయీ సంఘ సాధారణ మరియు ది.09-04-2015 గురువారము జరిగిన స్థాయీ సంఘ ప్రత్యేక (బడ్జెట్ క్యాపిటల్) సమావేశపు తీర్మానములను ధృవపరచుట.

2/39 - విజయవాడ నగరపాలక సంస్థ నందు మొత్తము 11 ఎలక్ట్రీషియన్ గ్రేడ్ -1 పోస్టులు కలవనియూ సదరు పోస్టులను ఎలక్ట్రీషియన్ గ్రేడ్ -2 క్యాడర్ వారికి ప్రమోషన్లు యిచ్చుట ద్వారా భర్తీ చేయవలసియున్నదని మరియు (1) శ్రీ S.రాజేశ్వరరావు, ఎలక్ట్రీషియన్ గ్రేడ్ - 1 ది.30-06-2012 న పదవీ విరమణ చేసిన కారణముగాను (2) శ్రీ E.పోతరాజు, ఎలక్ట్రీషియన్ గ్రేడ్ -1 ది.12-04-2013న మరణించిన కారణముగాను (3) శ్రీ Ch.S. నాగేశ్వరరావు, ఎలక్ట్రీషియన్ గ్రేడ్ -1 ది.30-06-2013న పదవీ విరమణ చేసిన కారణముగాను, (4) శ్రీ G. నాగేశ్వరరావు, ఎలక్ట్రీషియన్ గ్రేడ్ -1 ది.31-08-2013న పదవీ విరమణ చేసిన కారణముగాను మరియు 5) శ్రీ D.రాజేంద్రప్రసాద్, ఎలక్ట్రీషియన్ గ్రేడ్ -1 ది.30-06-2014న పదవీ విరమణ చేసిన కారణముగాను మొత్తము 5 ఎలక్ట్రీషియన్ గ్రేడ్- 1 పోస్టులు ఖాళీ కలవని మరియు రాబోవు ప్యానల్ సంవత్సర కాలములో ప్రస్తుతము ఎలక్ట్రీషియన్ గ్రేడ్-1 గా పనిచేయుచున్న శ్రీ బి. సాంబశివరావుగారు ది.30-06-2015న పదవీ విరమణ చేయవలసియున్నందున మరియు ప్రస్తుతము ఖాళీగా ఉన్న 5 ఎలక్ట్రీషియన్ గ్రేడ్-1 పోస్టులు కూడా కలుపుకొని మొత్తము 6 ఖాళీలు వచ్చే అవకాశము ఉన్నదని తెలియచేయుచూ మొత్తము 10 మందితో కూడిన ఈ క్రింది ప్యానల్ ను సమర్పించడమైనది.

| వరుస నెం. | పేరు | పుట్టిన తేది | ఎలక్ట్రీషియన్ గ్రేడ్ - 2 క్యాడర్‌లో చేరిన తేది | సామాజిక వర్గము | విద్యార్హతలు |
|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| 1 | యస్.సాంబశివరావు | 20-02-1972 | 28-04-1993 | బి.సి.(ఎ). | 1) యస్.యస్.సి.<br>2) ఐ.టి.ఐ.ఎలక్ట్రీషియన్ ట్రేడ్ టెస్ట్<br>3) ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగు డిప్లొమా |
| 2 | కె.భద్రాచలం | 05-06-1962 | 05-05-1993 | బి.సి.(బి) | 1) యస్.యస్.సి.<br>2) ఐ.టి.ఐ.ఎలక్ట్రీషియన్ ట్రేడ్ టెస్ట్ |

| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
|---|---|---|---|---|---|
| 3 | యం.వెంకటేశ్వరరావు | 01-05-1960 | 22-04-1998 | ఓ.సి. | 1) యస్.యస్.సి.<br>2) ఐ.టి.ఐవైర్‌మన్ ట్రేడ్ టెస్ట్<br>3) ఐ.టి.ఐ.ఎలక్ట్రీషియన్ ట్రేడ్ టెస్ట్<br>4) ఎ.డి.సి.ఎ. (లోటస్) కంప్యూటర్ ట్రైనింగ్ కోర్సు |
| 4 | యం.శ్రీనివాసన్ | 26-06-1965 | 22-04-1998 | ఓ.సి. | 1) యస్.యస్.సి.<br>2) ఐ.టి.ఐవైర్‌మన్ ట్రేడ్ టెస్ట్<br>3) ఐ.టి.ఐ.ఎలక్ట్రీషియన్ ట్రేడ్ టెస్ట్<br>4) ఎలక్ట్రికల్ సూపర్‌వైజర్ కోర్సు |
| 5 | యం.<br>రామలింగేశ్వరరావు | 01-02-1962 | 22-04-1998 | బి.సి.(బి) | 1) యస్.యస్.సి.<br>2) ఐ.టి.ఐ వైర్‌మన్ ట్రేడ్ టెస్ట్<br>3) ఐ.టి.ఐ. ఎలక్ట్రీషియన్ ట్రేడ్ టెస్ట్<br>4) ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగు డిప్లొమా |
| 6. | వి.సి.హెచ్.<br>సత్యనారాయణ రాజు | 10-06-1970 | 12-06-2000 | బి.సి.(డి) | 1) యస్.యస్.సి.<br>2) ఐ.టి.ఐ వైర్‌మన్ ట్రేడ్ టెస్ట్<br>3) ఐ.టి.ఐ. ఎలక్ట్రీషియన్ ట్రేడ్ టెస్ట్<br>4) ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగు డిప్లొమా |
| 7. | యం.సూర్యనారాయణ | 01-05-1965 | 12-06-2000 | బి.సి.(బి) | 1) యస్.యస్.సి.<br>2) ఐ.టి.ఐ.ఎలక్ట్రీషియన్ ట్రేడ్ టెస్ట్ |
| 8 | యం.విశ్వేశ్వరరావు | 14-01-1973 | 16-10-2002 | బి.సి.(డి) | 1) యస్.యస్.సి.<br>2) ఐ.టి.ఐ వైర్‌మన్ ట్రేడ్ టెస్ట్<br>3) ఐ.టి.ఐ.ఎలక్ట్రీషియన్ ట్రేడ్ టెస్ట్ |
| 9. | షేక్.లాల్ మహమ్మద్ | 10-06-1967 | 09-05-2006 | బి.సి.(బి) | 1) యస్.యస్.సి.<br>2) ఐ.టి.ఐ వైర్‌మన్ ట్రేడ్ టెస్ట్<br>3) ఐ.టి.ఐ.ఎలక్ట్రీషియన్ ట్రేడ్ టెస్ట్ |
| 10. | బెల్లపు శ్రీరామ్ | 07-08-1984 | 22-05-2006 | ఓ.సి. | 1) యస్.యస్.సి.<br>2) ఐ.టి.ఐ.ఎలక్ట్రీషియన్ ట్రేడ్ టెస్ట్ |

ప్రభుత్వ నిబంధనల ప్రకారము ప్రమోషన్లలో ఆయా క్యాడర్లలో SC, ST అభ్యర్థుల ప్రాతినిధ్యము వరుసగా 15% మరియు 6% లకు తగ్గకుండా నిర్వహించవలసియున్నదని మరియు ఆ విధముగా మంజూరు చేయబడిన 11 ఎలక్ట్రీషియన్ గ్రేడ్ -1 పోస్టులకుగాను 2 పోస్టులకు SC సామాజికవర్గ అభ్యర్థులు మరియు ఒక పోస్టునకు ST సామాజిక వర్గ అభ్యర్థి ఉండవలసియున్నదని, ప్రస్తుతము SC అభ్యర్థి ఒకరు ST అభ్యర్థి ఒకరు ఉన్నందున SC క్యాటగిరి నందు మరియొక పోస్టును భర్తీ చేయవలసియున్నదనియూ కానీ ఫీడర్ క్యాటగిరీలో SC క్యాటగిరికి చెందిన అభ్యర్థులు లేనందున ప్రభుత్వము వారు జి.ఓ.యం.యస్. నెం.2, సోషల్ వెల్ఫేర్ (SW.ROR1) డిపార్టుమెంటు, తేది.09-01-2004 నందు జారీ చేసిన ఉత్తర్వుల ననుసరించి సదరు పోస్టును సీనియారిటీ మరియు అర్హాత ప్రకారము భర్తీ చేయవచ్చునని సూచించుచూ పై పేర్కొనిన 10 మందితో కూడిన జాబితాలోని ఎలక్ట్రీషియన్ గ్రేడ్-2 ప్యానల్‌ను ఆమోదము కొరకు మరియు ఎలక్ట్రీషియన్ గ్రేడ్ -1 క్యాడరు నందు గల సదరు ఖాళీలను సీనియారిటీ ప్రకారము పై పట్టికలో 1 నుండి 5 వరకు తెలిపిన అభ్యర్థులతో ప్రమోషను ద్వారా భర్తీ చేయుటకు అనుమతి కోరుచున్న ఆఫీసు వారి సూచన చదవడమైనది.
(Rc.C5-13297/2001)

(స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.7, తేది: 04-04-2015 నందు వాయిదా వేయడమైనది.)

3/40 - విజయవాడ నగరపాలక సంస్థ ఉద్యానవన విభాగంలో పార్కులు, సెంట్రల్ డివైడర్స్ గ్రీన్ బెల్టులు మరియు ట్రాఫిక్ ఐలాండ్స్ నందు పచ్చదనం నిర్వహణ కొరకు 70 మంది పర్మినెంట్ వర్కర్లు మరియు 22 డ్వాక్రా / సి.యం.ఇ.వై. గ్రూపుల ద్వారా సుమారు 160 మంది వర్కర్లు విధులు నిర్వహించడం జరుగుచున్నది. సదరు వర్కర్లు వివిధ పార్కుల నందు పాదులు చేయుట కలుపు మొక్కలు పీకుట, 103 కంప్లయింట్లను పూర్తి చేయుట అవసరమైన చోట్ల కొమ్మలు తొలగించుట, క్రొత్త పార్కులను అభివృద్ధి చేయుట, నర్సరీలలో మొక్కలు పెంచుట, తోట పనులు చేయుట, ఊడ్చుట, ఆకుల చెత్త ఎత్తుట మొదలగు పనులు చేయుదురు.

ఉద్యానవన శాఖ నందు ఉన్న పర్మినెంట్ వర్కర్లు తక్కువగా ఉన్నందున పైన పేర్కొన్న పనులు నిర్వహించుటకుగాను 22 గ్రూపుల ద్వారా సుమారుగా 170 మంది వర్కర్లు పి.ఓ. (యు.సి.డి.) ద్వారా ఎస్.జె.ఎస్.ఆర్.వై., నిబంధనలకు అనుగుణముగా గతంలో కేటాయించబడినారు. వీరు కార్పోరేషన్ వారు పొందుపరచిన నియమ నిబంధనలకు లోబడి అంగీకార పత్రము సమర్పించి ఆయా పనులు నిర్వహించడం జరుగుచున్నది. సదరు గ్రూపుల కాల పరిమితి ముగిసినందున 31-3-2016 వరకు వారిని కొనసాగించుటకు అనుమతి కోరడమైనది.

సదరు వర్కర్లకు గవర్నమెంటు వారి మెమో నెం.2795/G2/2013 యం.ఏ., అండ్ యు.డి. (జి2) డిపార్టుమెంట్, తేది: 22-02-2014 ననుసరించి కనీస వేతనము రూ.8300/-లు చెల్లించవలసియున్నది. కావున సదరు 22 గ్రూపుల యందు ప్రస్తుతం విధులు నిర్వహించుచున్న 160 వర్కర్లకుగాను, ఒక సంవత్సర కాలమునకుగాను అనగా ది.1-4-2015 నుండి 31-3-2016 వరకు సుమారుగా రూ.189 లక్షలు అంచనా వ్యయం అవసరమగును. కనీస వేతనముతోపాటుగా ఇన్సూరెన్సు (ఇ.యస్.ఐ.) మరియు పి.ఎఫ్. లందు యజమాని వాటాతో సహా కలిపి చెల్లించవలసియున్నది. సదరు ఖర్చు నిమిత్తము 2015-2016 సం.ము బడ్జెట్ అంచనాల యందు ఎవిన్యూ మరియు తోటల నిర్వహణ పద్దు క్రింద రూ.225 లక్షలు కేటాయించడమైనది.

కావున సదరు 22 గ్రూపులకు చెందిన 160 మందిని ఒక సంవత్సర కాలముపాటు అనగా ది.1-4-2015 నుండి 31-3-2016 వరకు కొనసాగింపు కోరుచూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు వారి సూచనను చదవడమైనది. (ఆర్.సి.హెచ్.1-53573/2004)
(స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.19, తేది: 04-04-2015 నందు వాయిదా వేయడమైనది.)

4/41 - విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన **42వ డివిజన్‌లోని రాజగోపాలచారి మార్కెట్టు కాంప్లెక్స్** నందు లీజుకివ్వబడిన, ఈ క్రింద పట్టికలో పేర్కొన్న లీజుదారుని 3 సంవత్సరముల లీజు కాలము పూర్తి అయినందున మరియు వారి ప్రస్తుత లీజు కాలము 12 సం.ముల లోపున వుండి, గుడ్‌విల్ ఆక్షన్ ద్వారా షాపులను మొదటిసారి కేటాయింపు చేయబడినందున, G.O.Rt. No.535 M.A., dt.08-07-1998 మరియు G.O.Rt. No.791 M.A., dt.01-07-2002 లను అనుసరించి, ప్రస్తుతమున్న అద్దెపై 33 1/3% అద్దె పెంపుదలచేసి, లీజుదారునికి ఎప్పుడు షాపును ఖాళీ చేయమని నోటీసును జారీ చేసిన, అప్పుడు వెంటనే షాపును ఖాళీచేసి విజయవాడ నగరపాలక సంస్థకు అప్పగించు షరతుపై, లీజును ఒక సంవత్సర కాలమునకు ప్రస్తుత అద్దెపై 33 1/3% పెంచి లీజు కాలము పొడిగించు విషయమును సమాచారము నిమిత్తము స్థాయీ సంఘము వారి ముందుంచటమైనది.

| Sl. No. | Shop No. | Shop Extent Sq.Ft. | Name of the Lessee | Present Lease starting date | Present Lease expiry date | Lease period to be renewed | Present Rent Rs. | Rent enhance -ment at 33 1/3% Rs. |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | E1 | 52.50 | K. Ravi Kumar | 1-6-2011 | 31-5-2014 | 1-6-2014 to 31-5-2015 | 1,400/- | 1,867/- |

(Rc.N3-106940/2014)

5/42 - విజయవాడ నగరములోని ప్రజలకు చేపల విక్రయదారులకు సౌకర్యముగా ఉండుటకు 43వ డివిజన్ దుర్గాపురం నందు చేపల మార్కెట్ నిర్మించుటకు నేషనల్ ఫిషరీస్ డెవలప్‌మెంట్ బోర్డు వారు రూ.87.90 లక్షలు మంజూరు చేయడమైనది.

అంచనా వ్యయములో నేషనల్ ఫిషరీస్ డెవలప్‌మెంట్ బోర్డు వారు తమ సంస్థ ఆర్థిక సహాయము క్రింద అంచనా విలువ రూ.87.90 లక్షలలో 90% అనగా రూ.79.11 లక్షలు గ్రాంటుగా మంజూరు చేసియున్నారు. ఇంకనూ అవసరమగు 10% అంచనా వ్యయము రూ.8.79 లక్షలు విజయవాడ నగరపాలక సంస్థ వారు గతంలో కౌన్సిల్ తీర్మానము నెం.137, ది.12-01-2011 నందు జనరల్ ఫండ్స్ నుండి మంజూరు చేసియున్నారు. ఫిష్ మార్కెట్ సముదాయము నందు ఇప్పటి వరకు వివిధ పనుల నిమిత్తము రూ.43.36 లక్షలు ఖర్చు చేయడమైనది.

ఇంకనూ ఫిష్ మార్కెటు సముదాయమునందు మిగిలిన పనులు అనగా నీటి సరఫరా సదుపాయములు, టాయిలెట్స్ బ్లాకు, కాంపౌండ్ వాల్, డ్రస్సింగ్ హాలు, అంతర్గత పాత్‌వేలు మరియు డ్రైనేజి సదుపాయములు ఏర్పాటు చేయుటకు రూ.24.26 లక్షలతో అంచనాలు తయారుచేసి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.ఇ11-115394/15).

6/43 - విజయవాడ రూరల్ మండలములోని జక్కంపూడి గ్రామము నందు Rs.No.95 నకు చెందిన AC - 1.94 cents క్వారిపిట్ భూమి హక్కుదారులైన 1) జి.రాజేంద్ర ప్రసాద్ 2) కె. రాఘువరావు 3) యం. సోమేశ్వరరావు మరియు 4) యన్ కన్నారావు అనువారు తమ క్వారిపిట్ భూమిని నగరపాలక సంస్థలో ఉత్పన్నవుచున్న వ్యర్థాలను వేసుకొను డంపింగ్ యార్డుగ ఉపయోగించుటకు అంగీకరించి 1 సంవత్సర కాలమునకు రూ.6.50 లక్షలకు లీజుకు ఇచ్చియున్నారు. ఈ సమయము ది.26-04-2015 నాటికి పూర్తి అగును. కావున సదరు హక్కుదారులు క్వారిపిట్ నందు ఇంకను వ్యర్థములు వేసుకొనుటకు అవకాశము ఉన్నందున మరియొక సంవత్సరకాలమునకు లీజుకు ఇచ్చుటకు అంగీకరించి అంగీకార పత్రమును సమర్పించియున్నారు.

దీనిపై కమీషనరు గారు పరిశీలించి లీజు సొమ్మును 6 నెలలకు నెగోషియేట్ చేయు భాద్యతను ఎస్టేట్ ఆఫీసర్ గారికి అప్పగించగా పిదప హక్కుదార్లు నెగోషియోట్ చేసిన తర్వాత 6 నెలల కాలమునకు రూ. 3.00 లక్షలకు అంగీకరించి అంగీకార పత్రమును సమర్పించియున్నారు.

కావున ప్రస్తుతము నగరపాలక సంస్థ డంపింగ్ యార్డు నిమిత్తము చేయుచున్న లాండ్ ఎక్విజిషన్ ప్రతిపాదనలు పూర్తి అగుటకు కొంత సమయము పట్టు అవకాశము ఉన్నందువలన మరియు నగరపాలక సంస్థకు ఏవిధమైన డంపింగ్ చేయు ప్రదేశము లేనందువలన పైన చెప్పబడిన AC -1.94 cents క్వారిపిట్ భూమిని 6 నెలలకు అనగా ది.26-04-2015 నుండి 25-10-2015 వరకు లీజుకు తీసుకొని నగరపాలక సంస్థ వ్యర్థములు వేయు డంపింగ్ యార్డ్‌గా వినియోగించుట కొరకు అవసరమైన అంచనా మొత్తము రూ.3.00 లక్షలు (అక్షరాల మూడు లక్షలు) రూపాయలు మంజూరు చేయవలసినదిగా స్థాయి సంఘము వారి అనుమతి కోరుచూ వ్రాయబడిన ఆఫీసు సూచన చదవటమైనది.

(Rc-$V_1$-103704/2014)

7/44 - గవర్నమెంటు వారి ఉత్తర్వులు G.O.Rt.No.96, dt.16-02-2015ను చదవటమైనది.

విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని లంబాడీపేట, మున్సిపల్ డిస్పెన్సరీ నందు డాక్టర్ వై.రమేష్ (ఆయుర్వేధిక్) కాంట్రాక్ట్ పద్ధతిపై G.O.Rt.No.832, dt.15-07-2002 గల ఉత్తర్వుల ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థ యందు పనిచేయుచున్నారు. వారికి నెలకు రూ.6,000/-లు చొప్పున గౌరవ వేతనము చెల్లించుట జరుగుచున్నది. ది.21-08-2013న డాక్టర్ వై.రమేష్ గారు తన అర్జీ నందు సదరు వేతనము సరిపోవుట లేదనియూ, కావున గౌరవ వేతనము పెంచవలసినదిగా కోరియున్నారు. సదరు అర్జీని గవర్నమెంటు వారికి పంపగా గవర్నమెంటు వారి ఉత్తర్వులు G.O.Rt.No.96, dt.16-02-2015 నందు గౌరవ వేతనమును రూ.6000/-ల నుండి రూ.18,000/- లకు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయబడినవి.

సదరు గవర్నమెంటు వారి ఉత్తర్వులు G.O.Rt.No.96, dt.16-02-2015 ప్రకారము డాక్టర్ వై.రమేష్ (ఆయుర్వేదిక్) గారికి ది.01-03-2015 నుండి పెంచిన గౌరవ వేతనము రూ.6,000/-ల నుండి రూ.18,000/-ల చొప్పున నెలకు చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి ఆమోదమును కోరుచున్న ఆఫీసు సూచన చదవటమైనది.
(ఆర్.సి.ఎఫ్.1-104587/2010)

8/45 - విజయవాడ నగరపాలక సంస్థ ఆధీనములోని వివిధ స్టేడియంలు, స్విమ్మింగ్ పూల్స్ మరియు ఇతర క్రీడా ప్రాంగణముల యందు వివిధ పనులనగా శుభ్రపరుచుట, కాపలా విధులు నిర్వర్తించుటకుగాను 10 మందితో కూడిన 'రాజీవ్ స్విమ్మింగ్ పూల్ CMEY గ్రూపు' మరియు 12 మందితో కూడిన 'పండు యువజన సంఘం గ్రూపు' లను వరుసగా 2004, 2005 సంవత్సరములలో నగరపాలక సంస్థ UCD విభాగము ద్వారా నియమించడమైనది. వీరికి అదనముగా మరో ఇద్దరు వర్కర్లను కాంట్రాక్టు పద్ధతిపై నియమించుట జరిగినది. సదరు 24 మంది వర్కర్లు (12+10+2=24) నియామకపు తేదీ నుండి నగరపాలక సంస్థ క్రీడా విభాగము నందు వివిధ ప్రదేశములలో పనిచేయుచున్నారు. కాల క్రమేణా వీరిలో ఇద్దరిని క్రమశిక్షణా చర్యలలో భాగంగా తొలగించగా మరొక ఇద్దరు మరణించడం జరిగినది. కావున ప్రస్తుతము మొత్తము 20 మంది వర్కర్లు మాత్రమే వివిధ క్రీడా ప్రాంగణములలో పనిచేయుచున్నారు. వీరి యొక్క కాలపరిమితి 31-03-2015తో ముగిసియున్నది. వీరియొక్క సేవలు అవసరమైన దృష్ట్యా వీరి కాలపరిమితిని మరొక సంవత్సర కాలము అనగా ఏప్రియల్-2015 నుండి మార్చి-2016 వరకు పొడిగించుచూ వీరి వేతనముల కొరకు మనిషి ఒక్కింటికి రూ.6700/-చొప్పున 20 మందికి నెల ఒక్కింటికి రూ.1,34,000/- చొప్పున ఒక సంవత్సరమునకు అగు వ్యయం రూ.16,08,000/- ఆమోదము కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచడమైనది.
(Rc.Sports-116044/2015)

9/46 - విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఎలక్ట్రికల్ సెక్షన్ నందు తుమ్మలపల్లి కళాక్షేత్రము నందు కేర్‌టేకర్‌గా విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు వర్కర్ యొక్క కాల పరిమితి ది.31-03-2015 తేదీ నాటికి ముగియుచున్నది. కావున సదరు కేర్ టేకర్ యొక్క విధులను వినియోగించుటకు మరొక సంవత్సర కాలముపాటు వినియోగించుటకు ది.01-04-2015 నుండి ది.31-03-2016 వరకు వేతనము చెల్లించుటకు అంచనాలు ఈ క్రింది విధముగా పొందుపర్చబడినవి.

| క్రమ సంఖ్య | సిబ్బంది | పిరియడ్ | ఒక రోజు వేతనం రూ. | మొత్తము రూ. |
|---|---|---|---|---|
| 1. | కేర్‌టేకర్‌గా తుమ్మలపల్లి కళాక్షేత్రం | 1-4-2015 నుండి 31-3-2016 | 360/- (SSR - 2014-15 రేటు ప్రకారం) | 1,31,400.00 |
| | | | **మొత్తం** | **1,31,400.00** |
| | ఇ.యస్.ఐ. షేర్ 4.75 శాతం | | | 6,241.50 |
| | ప్రావిడెంట్ ఫండ్ షేర్ 13.61 శాతం | | | 17,883.54 |
| | | | మొత్తం | 1,55,525.04 |
| | | | **లేక మొత్తం రూ.** | **1,56,000.00** |

కావున పైన పేర్కొనబడిన విధముగా ది.01-04-2015 నుండి ది.31-03-2016 వరకు తుమ్మలపల్లి కళాక్షేత్రము నందు కేర్ టేకర్‌గా పనిచేయుచున్న కాంట్రాక్టు వర్కరుకు వేతనము అంచనాలు తయారు చేయగా, రూ.1,56,000/-లు వ్యయం అగును. సదరు సర్వీసుల నిర్వహణకు వ్యయము రూ.1,56,000/-లు మంజూరు చేయుటకు మరియు టెండర్లు పిలుచుటకు, స్థాయీ సంఘము వారి ఆమోదం కోరుచూ స్థాయీ సంఘం వారి ముందు వుంచిన ఆఫీసు సూచన చదవటమైనది.
(ఆర్.సి.ఇ3-114440/15)

10/47- శ్రీమతి యస్.విద్యాదేవి, రిటైర్డు రికార్డు అసిస్టెంట్, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు ది.16-09-2014 నుండి ది.23-09-2014 వరకు తను ట్రీట్‌మెంటు నిమిత్తము శ్రీసాయిచంద్ర డెంటల్ కేర్, తెనాలి నందు ఇన్‌పేషంటుగా చేరి "Caries Teeth, 2 months" కు సర్జరీతో పాటుగా ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.8,150/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు. దరిమిలా అర్జీతో పాటు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము ది ప్రిన్సిపల్, గవర్నమెంటు డెంటల్ కాలేజ్ & హాస్పిటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ Rc.No.33/GDCH/Acct/2014, dt.18-02-2015 నందు శ్రీమతి యస్.విద్యాదేవి, రిటైర్డు రికార్డు అసిస్టెంట్‌కు విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.6,400/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం. & F.W (K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.వో.యం. యస్.నెం.180, హెచ్.యం.అండ్ యఫ్.డబ్ల్యు. (K1)డిపార్టుమెంటు, ది.11-5-2006, జి.వో.యం.యస్. నెం.105, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007 మరియు G.O.Ms.No.397 HM&FW(K1) Dept., dt:14-11-08 ననుసరించి చెల్లించవచ్చునని సిపార్సు చేసినారు.

కనుక ది ప్రిన్సిపల్, గవర్నమెంటు డెంటల్ కాలేజ్ & హాస్పిటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.6,400/-లను (ఆరు వేల నాలుగు వందల రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీమతి యస్.విద్యాదేవి, రిటైర్డు రికార్డు అసిస్టెంట్‌కు విజయవాడ నగర పాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూవచ్చిన ఆఫీసు సూచనను చదవడమైనది. (Rc.C11-149074/2014/1)

11/48 - శ్రీమతి యస్.విద్యాదేవి, రిటైర్డు రికార్డు అసిస్టెంట్, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు ది.16-09-2014 నుండి ది.23-09-2014 వరకు తను ట్రీట్‌మెంటు నిమిత్తము శ్రీసాయిచంద్ర డెంటల్ కేర్, తెనాలి నందు ఇన్‌పేషంటుగా చేరి "Caries Teeth, 2 months" కు సర్జరీతో పాటుగా ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.13,550/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు. దరిమిలా అర్జీతో పాటు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము ది ప్రిన్సిపల్, గవర్నమెంటు డెంటల్ కాలేజ్ & హాస్పిటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ Rc.No.33/GDCH/Acct/2014, dt.18-02-2015 నందు శ్రీమతి యస్.విద్యాదేవి, రిటైర్డు రికార్డు అసిస్టెంట్‌కు విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.10,000/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం. & F.W(K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.వో.యం. యస్.నెం.180, హెచ్.యం.అండ్ యఫ్.డబ్ల్యు. (K1) డిపార్టుమెంటు, ది.11-5-2006, జి.వో.యం. యస్.నెం. 105, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007 మరియు G.O.Ms.No.397 HM&FW(K1) Dept., dt:14-11-08 ననుసరించి చెల్లించవచ్చునని సిపార్సు చేసినారు.

కనుక ది ప్రిన్సిపల్, గవర్నమెంటు డెంటల్ కాలేజ్ & హాస్పిటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.10,000/-లను (పది వేల రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీమతి యస్.విద్యాదేవి, రిటైర్డు రికార్డు అసిస్టెంట్‌కు విజయవాడ నగర పాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూవచ్చిన ఆఫీసు సూచనను చదవడమైనది. (Rc.C11-149074/2014/2)

12/49- శ్రీమతి యస్.విద్యాదేవి, రిటైర్డు రికార్డు అసిస్టెంట్, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు ది.16-09-2014 నుండి ది.23-09-2014 వరకు తను ట్రీట్‌మెంటు నిమిత్తము శ్రీసాయిచంద్ర డెంటల్ కేర్, తెనాలి నందు ఇన్‌పేషంటుగా చేరి "Caries Teeth, 2 months" కు సర్జరీతో పాటుగా ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.9,050/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు. దరిమిలా అర్జీతో పాటు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము ది ప్రిన్సిపల్, గవర్నమెంటు డెంటల్ కాలేజ్ & హాస్పిటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ

Rc.No.33/GDCH/Acct/2014, dt.18-02-2015 నందు శ్రీమతి యస్.విద్యాదేవి, రిటైర్డు రికార్డు అసిస్టెంట్‌కు విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.9,000/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం. & F.W(K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.వో.యం.యస్. నెం.180, హెచ్.యం.అండ్ యఫ్.డబ్ల్యు. (K1)డిపార్టుమెంటు, ది.11-5-2006, జి.వో.యం.యస్.నెం. 105, హెచ్.యం. & F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007 మరియు G.O.Ms.No.397 HM&FW(K1) Dept., dt:14-11-08 ననుసరించి చెల్లించవచ్చునని సిపార్సు చేసినారు.

కనుక ది ప్రిన్సిపల్, గవర్నమెంటు డెంటల్ కాలేజ్ & హాస్పిటల్, విజయవాడ వారు స్కృటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.9,000/-లను (తొమ్మిది వేల రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీమతి యస్.విద్యాదేవి, రిటైర్డు రికార్డు అసిస్టెంట్‌కు విజయవాడ నగర పాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూవచ్చిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C11-149074/2014/3)

13/50 - శ్రీయన్.వి.నారాయణరావు, రిటైర్డు రికార్డు అసిస్టెంట్, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు ది.10-11-2014 నుండి ది.10-11-2014 వరకు తను ట్రీట్‌మెంటు నిమిత్తము డా.రమేష్ కార్డియాక్ & మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ (ప్రై) లిమిటెడ్, విజయవాడ నందు ఇన్‌పేషంటుగా చేరి "CCF, Moderate LV Dysfunction Sys HTN" కు ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.2,839/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు. దరిమిలా అర్జీతో పాటు బిల్లులను స్కృటినీ నిమిత్తము సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ Rc.No.1438/MR/G6II/14, dt.05-02-2015 నందు శ్రీయన్.వి.నారాయణరావు, రిటైర్డు రికార్డు అసిస్టెంట్‌కు విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.2,739/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం. & F.W(K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.వో.యం. యస్.నెం.180, హెచ్.యం.అండ్ యఫ్.డబ్ల్యు. (K1) డిపార్టుమెంటు, ది.11-5-2006, జి.వో.యం. యస్. నెం.105, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007 మరియు G.O.Ms.No.397 HM & FW(K1) Dept., dt:14-11-08 ననుసరించి చెల్లించవచ్చునని సిపార్సు చేసినారు.

కనుక సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారు స్కృటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.2,739/-లను (రెండు వేల ఏడు వందల ముప్పై తొమ్మిది రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీయన్.వి.నారాయణరావు, రిటైర్డు రికార్డు అసిస్టెంట్‌కు విజయవాడ నగర పాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూవచ్చిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C11-157477/2014)

14/51 - శ్రీమతి జె.మరియమ్మ, W/o జె.మాథ్యూస్, రిటైర్డు డ్రైవరు, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు తన భార్యకు ట్రీట్‌మెంట్ నిమిత్తము ది.25-05-2014 నుండి ది.04-06-2014 వరకు కృష్ణా గ్యాస్ట్రో & లివర్ సెంటర్, విజయవాడ నందు ఇన్‌పేషంటుగా చేరి "Large Liver Abscess with Septicemia" కు ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.59,691/-లను రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు. దరిమిలా అర్జీతో పాటు బిల్లులను స్కృటినీ నిమిత్తము డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యూకేషన్, హైదరాబాదు వారికి పంపగా వారు వారి యొక్క లేఖ L.Dis.No.43612(1)/MA-C/2014, dt.14-02-2015 నందు శ్రీ జె.మాథ్యూస్, రిటైర్డు డ్రైవరు, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.54,516/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం. &F.W(K1) డిపార్టుమెంటు, ది.15-03-2005, జి.వో.యం. యస్.నెం.180, హెచ్.యం.అండ్ యఫ్.డబ్ల్యు. (K1)డిపార్టుమెంటు, ది.11-05-2006, జి.వో.యం. యస్.నెం.105, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు,

ది.9-4-2007 మరియు G.O.Ms.No.397 HM&FW(K1) Dept., dt:14-11-08 ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కనుక డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యూకేషన్, హైదరాబాదు వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.54,516/-లను (యాభై నాలుగు వేల ఐదు వందల పదహారు రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీ జె.మాథ్యూస్, రిటైర్డు డ్రైవరు విజయవాడ నగర పాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూవచ్చిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C11-157494/2014)

15/52 - శ్రీమతి బి.కాంతమ్మ, సీనియర్ అసిస్టెంటు, విజయవాడ నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు వారు విజేత హాస్పిటల్, విజయవాడ నందు ది.31-10-2014 నుండి ది.14-11-2014 వరకు (Severe, Osteoarthritis (RT>Lt)" ట్రీట్‌మెంటు చేయించుకొనియున్నారని తెలియజేయుచూ, అందు నిమిత్తము ఖర్చుచేసిన మొత్తము రూ.1,90,000/-లను మెడికల్ రీయింబర్సుమెంటు చేయవలసినదిగా కోరుచూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీతో పాటు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషను, గవర్నమెంటు ఆఫ్ ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ వారికి పంపగా, వారు వారి యొక్క లేఖ L.Dis.No.1015(1)/MA-C/2015, dt.23-02-2015 నందు శ్రీమతి బి.కాంతమ్మ, సీనియర్ అసిస్టెంటు, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.1,56,000/-లు ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్ విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం.&F.W(K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.వో.యం.యస్.నెం.180, హెచ్.యం.అండ్ యఫ్.డబ్ల్యు. (K1) డిపార్టుమెంటు, ది.11-5-2006, జి.వో.యం.యస్.నెం.105, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007 మరియు G.O.Ms. No.397 HM & FW(K1) Dept., dt:14-11-08 ననుసరించి చెల్లించవచ్చునని సిపార్సు చేసినారు.

కనుక డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషను, గవర్నమెంటు ఆఫ్ ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.1,56,000/-లను (లక్ష యాభై ఆరువేల రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీమతి బి.కాంతమ్మ, సీనియర్ అసిస్టెంటు, విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C1-160443/2014)

16/53 - శ్రీ బి.శివశంకర కుమార్, సీనియర్ అసిస్టెంటు, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు వారి భార్య శ్రీమతి బి.నాగలక్ష్మి గారు ది.15-10-2014 నుండి 27-10-2014 వరకు "Ca. Urinary Bladder" ట్రీట్‌మెంటు నిమిత్తము సిటీ క్యాన్సర్ సెంటర్, విజయవాడ నందు ఇన్ పేషంటుగా ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియయపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.47,855/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ ఆర్‌సి.నెం.16/MR/G6II/14, తేది.03-03-2015 నందు శ్రీ బి.శివశంకర కుమార్, సీనియర్ అసిస్టెంటు, నగరపాలక సంస్థ, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.43,827/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్ విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం.& F.W(K1) డిపార్టుమెంటు, ది.15.3.2005ల ననుసరించి చెల్లించవచ్చునని సిపార్సు చేసినారు.

కనుక సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.43,827/-లను (నలభై మూడు వేల ఎనిమిది వందల ఇరవై ఏడు రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీ బి.శివశంకర కుమార్, సీనియర్ అసిస్టెంటు, విజయవాడ నగర పాలక సంస్థ వారికి

చెల్లించుటకుగాను అనుమతికోరుతూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C1-159700/2014)

17/54- శ్రీ బి.శివశంకర కుమార్, సీనియర్ అసిస్టెంటు, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు వారి భార్య శ్రీమతి బి.నాగలక్ష్మి గారు ది.18-09-2014 నుండి 27-09-2014 వరకు "Ca. Urinary Bladder" ట్రీట్‌మెంటు నిమిత్తము సిటీ క్యాన్సర్ సెంటర్, విజయవాడ నందు ఇన్ పేషంటుగా ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియయపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.41,264-50లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ ఆర్‌సి.నెం.17/MR/G6II/14, తేది.03-03-2015 నందు శ్రీ బి.శివశంకర కుమార్, సీనియర్ అసిస్టెంటు, నగరపాలక సంస్థ, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.35,960/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్ విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం.& F.W(K1) డిపార్టుమెంటు, ది.15.3.2005ల ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కనుక సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.35,960/-లను (ముప్పై ఐదు వేల తొమ్మిది వందల అరవై రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీ బి.శివశంకర కుమార్, సీనియర్ అసిస్టెంటు, విజయవాడ నగర పాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతికోరుతూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C1-159697/2014)

18/55 - ది.27-08-2014వ తేదీన మరణించిన జి.సత్యనారాయణమూర్తి, వర్కు ఇన్‌స్పెక్టరుకి వారి భార్య అయిన శ్రీమతి కె.సత్యవతి గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.S.A.No.MC/004460/F.P/P.2/2014-15, తేది.16-03-2015 నందు ఈ దిగువ తెల్పిన కుటుంబపించను లాభములను మరియు మరణించిన జి.సత్యనారాయణమూర్తి, వర్కు ఇన్‌స్పెక్టరు వారి కుమారుడు అయిన శ్రీకె.శివరామ్‌కు 2వ భాగమును రూ.3,41,835/-లను మరణ పారితోషికము నుండి చెల్లించుటకు సిఫార్సు చేసినారు.

1) మరణ పారితోషికమును లేటు జి.సత్యనారాయణమూర్తి, వర్కు ఇన్‌స్పెక్టరు భార్య అయిన శ్రీమతి కె.సత్యవతికి 1వ భాగమునురూ.3,41,835/-లు ఒకే మొత్తము గాను,
2) మరణ పారితోషికమును లేటు జి.సత్యనారాయణమూర్తి, వర్కు ఇన్‌స్పెక్టరు వారి కుమారుడు అయిన శ్రీకె.శివరామ్‌కు 2వ భాగమును రూ.3,41,835/-లనుఒకే మొత్తము గాను,
3) కుటుంబ పింఛను రూ.11,825/- పింఛను దారుడు మరణించిన మరుసటి తేదీ నుండి 7 సంవత్సరముల తర్వాత లేదా ది.27-08-2021 వరకు ఏది ముందైతే అంతవరకు, ఆ తదుపరి ది:28-08-2021 నుండి నెలకు రూ.7,095/-లు చొప్పున శ్రీమతి కె.సత్యవతి, W/o లేటు జి.సత్యనారాయణమూర్తి, వర్కు ఇన్‌స్పెక్టరుకు చెల్లించబడును.

కావున సదరు కుటుంబ పించను లాభములను శ్రీమతి కె.సత్యవతి, W/o. లేటు జి.సత్యనారాయణమూర్తి, వర్కు ఇన్‌స్పెక్టరుకు మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.C11-100797/2015)

19/56- ది.31-01-2015వ తేదీన పదవీ విరమణ చేసిన శ్రీయమ్.వెంకటేశ్వరరావు, లైన్‌మెన్‌కు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ యస్.ఏ.నెం.MC/004459/S.P/P.2/2014-15, తేది.16-03-2015 నందు ఈ దిగువ తెల్పిన పించను లాభములను సిఫార్సు చేసినారు.

1) పదవీ విరమణ పించను రూ.12,150/-ల చొప్పున ది.01-02-2015 నుండి,
2) పదవీ విరమణ పారితోషకము రూ.7,13,279/-లు ఒకే మొత్తము గాను,
3) కుటుంబ పింఛను రూ.12,150/-లను పింఛను దారుడు మరణించిన తేదీ నుండి 7 సంవత్సరముల తర్వాత లేదా ది:27-01-2022 వరకు ఏది ముందైతే అంతవరకు, ఆ తదుపరి ది:28-01-2022 నుండి నెలకు రూ.7,290/-ల చొప్పున చెల్లించబడును.

కావున సదరు కుటుంబ పించను లాభములను శ్రీయమ్.వెంకటేశ్వరరావు, రిటైర్డ్ లైన్‌మెన్‌కు మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.C11-100905/2015)

20/57- ది.14-09-2012వ చనిపోయిన పి.హెచ్.వర్కరు శ్రీ పి.పెద గోవిందు గారి భార్య శ్రీమతి పి.రమాదేవి కుమారులు శ్రీ పి.కోటేశ్వర రావు మరియు శ్రీ పి.ఏసుబాబు గార్లకు ది జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.S.A.No.MC/004458/F.P/P.2/2014-15, తేది.16-02-2015 మూడు లేఖల నందు ఈ దిగువ తెల్పిన కుటుంబ పించను లాభములను నిర్ణయించి పంపినారు:

1) పదవీ మరణ పారితోషికములు రూ.1,41,129/-లు మూడు సమాన వాటాలుగా ఒక్కొక్కరికి రూ.47,043/-లు చొప్పున పైన తెలిపిన ముగ్గురకు చెల్లించవలెను.
2) కుటుంబ పింఛను నెలకు రూ.5,300/-లు చొప్పున ది.15-09-2012 నుండి తదుపరి 7 లేక 5 సంవత్సరముల వరకు లేదా ది.14-09-2019 వరకు ఆ తదుపరి 15-09-2019 నుండి నెలకు రూ.3,350/-లు చొప్పున పింఛను నిబంధనల మేరకు చనిపోయిన పి.హెచ్. వర్కరు శ్రీ పి.పెద గోవిందు గారి భార్య శ్రీమతి పి.రమాదేవి గారికి చెల్లించవలయును.

కావున సదరు కుటుంబ పించను లాభములు చనిపోయిన పి.హెచ్. వర్కరు శ్రీ పి.పెద గోవిందు గారి భార్య శ్రీమతి పి.రమాదేవి గారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.F3-143100 / 2014)

21/58- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన జనరల్ మరియు విద్యా మొదలగు పద్దుల యొక్క ది.30-03-2015 నుండి ది.04-04-2015 వరకు మరియు ది.06-04-2015 నుండి ది.10-04-2015తో ముగియు కాలములకు అక్కౌంట్స్ స్టేట్‌మెంట్, జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘము వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపర్చడమైనది.
(ఆర్.సి.ఇ.ఓ.ఎ-నెం.1/96(B2)

సెక్రటరీ (FAC),
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
స్థాయీ సంఘ ఛైర్‌పర్సన్ మరియు మేయరు గారికి,
స్థాయీ సంఘ సభ్యులకు.

నకలు: డిప్యూటీ మేయరు గారికి,
" అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
" ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్సు గారికి మరియు అందరు అధికారులకు,
" కమీషనరు గారి టేబులునకు.
" నోటీసు బోర్డునకు.

**ది.24-04-2015న జరిగిన స్థాయీ సంఘ సమావేశములో**
**స్థాయీ సంఘ ఛైర్మన్ మరియు మేయరు గారి అనుమతితో ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు**

22/59- విజయవాడ నగరము నందు 57 మరియు 59వ డివిజన్‌లలో నాన్‌ప్లాన్ గ్రాంటు (ఎస్.సి.ఎస్.పి.) పథకము క్రింద ఈ క్రింద తెలిపిన పనులకు అంచనాలు తయారు చేసి స్థాయీ సంఘము వారి ముందస్తు అనుమతులకు లోబడి టెండర్లు పిలవడమైనది.

| వరుస నెం. | పనిపేరు | అంచనా మొత్తం రూ. లక్షలలో |
|---|---|---|
| 1 | 57వ డివిజన్ ప్రకాష్‌నగర్ నందు బ్లాక్ నెం.52 నుండి 63 మరియు 180/1 నుండి 180/6 ఎస్.సి. / ఎస్.టి ఏరియాలనందు సిమెంటు రోడ్లు వేయుట మరియు పాత పాయకాపురం చెంచుల ఏరియానందు డ్రైయిన్లు రిపేర్లు చేయుట | 29.00 |
| 2 | 59వ డివిజన్ ఎన్.ఎస్.సి. బోస్ నగర్ లోని చర్చి ముందు వైపు రోడ్డునకు సిమెంటు రోడ్డు వేయుట | 27.00 |

కావున పైన తెలిపిన పనులకు ఆఫీసు వారు తీసుకున్న ముందస్తు చర్యను రాటిఫై చేయవలసినదిగా స్థాయీ సంఘము వారి అనుమతి కోరుతూ వచ్చిన ఆఫీసు సూచన చదవటమైనది.

**(Rc.E11-114523/2015)**

23/60- శ్రీ బి. జగన్మోహన్ రావు, పి.హెచ్. వర్కరు, కోడ్ నెం.6026 గారు తన అత్యవసర వైద్య చికిత్స నిమిత్తము ("CSOM BOTH EARS") విజయవాడ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, విజయవాడ నందు ది. 23-6-2014 నుండి ది.24-6-2014 వరకు చికిత్స పొందుట వలన రూ.32,882/-లు ఖర్చు అయినదనియూ, సదరు మొత్తమును రీయింబర్సుమెంటుగా మంజూరు చేయుటకు కోరుచూ సంబంధిత మెడికల్ బిల్లులను దాఖలు పరచినారు. సదరు బిల్లులను స్క్రూటిని నిమిత్తము సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారికి పంపగా వారి ఉత్తర్వులు Lr.No.1539/MR/G6-II/14, తేది.10-12-2014 నందు వారికి చెల్లించవలసిన మొత్తము రూ.21,850/-లుగా సిఫార్సు చేయడమైనది.

కావున సదరు మొత్తము రూ.21,850/-లు (అక్షరాల ఇరువది ఒక్కవేయి ఎనిమిది వందల ఏబది రూపాయలు మాత్రమే) శ్రీ బి. జగన్మోహన్ రావు, పి.హెచ్. వర్కరు, కోడ్ నెం.6026 గారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.F4-132714/2014)

24/61- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన జనరల్ మరియు విద్యా మొదలగు పద్దుల యొక్క ది.13-04-2015 నుండి ది.18-04-2015తో ముగియు కాలమునకు అక్కౌంట్స్ స్టేట్‌మెంట్, జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘము వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపర్చడమైనది.
(ఆర్.సి.ఇ.ఓ.ఎ-నెం.1/96(B2)

25/62 - విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-2, డివిజన్ నెం.42 పరిధిలోని గాంధీనగర్‌లో గల సుమారు 43,200 (360x120) చ.అ.ల విస్తీర్ణములో గల జింఖానా గ్రౌండ్స్ (స్వతంత్ర మైదానము) నందు ఆధ్యాత్మికపరమైన కార్యక్రమములకు, మీటింగులు మరియు వివిధ కార్యక్రమములు నిర్వహించుకొనువారికి రోజువారి అద్దెలు స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.283, తేది.17-03-2011 ప్రకారము ఈ క్రింద తెలియజేయబడిన అద్దెలతో జింఖానా

గ్రౌండ్‌ను అద్దెకు యిచ్చుట జరుగుచున్నది.

| వరుస నెం. | కార్యక్రమము | ఒకరోజునకు అద్దె రూ. | శానిటేషన్ ఛార్జీలు రోజునకు రూ. |
|---|---|---|---|
| 1 | మీటింగ్‌లు మరియు వివిధ కార్యక్రమములకు | రూ.5,000/- | రూ.1,000/- |
| 2 | ఆధ్యాత్మికపరమైన కార్యక్రమములకు | రూ.2,000/- | రూ.1,000/- |

ప్రస్తుత ధరలనుబట్టి నిర్వహణ వ్యయము పెరిగినందున, జింఖానా గ్రౌండ్ యొక్క రోజువారి అద్దెలను పెంచవలసిన అవసరము ఉన్నది.

కావున, జింఖానా గ్రౌండ్ నందు నిర్వహించు ప్రతి కార్యక్రమమునకు రోజువారి అద్దెను రూ.10,000/-లు మరియు శానిటేషన్ ఛార్జీలు రూ.1,000/-లు రోజునకు వసూలు చేయు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N4-114252/2015)

సెక్రటరీ (FAC),
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
స్థాయీ సంఘ ఛైర్‌పర్సన్ మరియు మేయరు గారికి,
స్థాయీ సంఘ సభ్యులకు.

నకలు: డిప్యూటీ మేయరు గారికి,
" అదనపు కమీనషర్ (జనరల్) గారికి,
" ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్సు గారికి మరియు అందరు అధికారులకు,
" కమీషనరు గారి టేబులునకు.
" నోటీసు బోర్డునకు.

**పుర పరిపాలనా శాఖ**

| | |
|---|---|
| నుండి | టు |
| శ్రీ జి. నాగరాజు, బి.ఏ., | గౌరవనీయులైన స్థాయీ సంఘ ఛైర్మన్ |
| అదనపు కమీషనర్ (జనరల్) | మరియు మేయరు గారికి |
| మరియు సెక్రటరీ (FAC), | మరియు స్థాయీ సంఘ సభ్యులకు, |
| విజయవాడ నగరపాలక సంస్థ, | విజయవాడ నగరపాలక సంస్థ, |
| విజయవాడ. | విజయవాడ. |

తేది: -04-2015

ఆర్యా / ఆర్యాణి,

విషయము:- సమావేశములు - స్థాయీ సంఘుము సాధారణ సమావేశములు - తీర్మానములు - పంపుట - గురించి.

<<>>

ది.24-04-2015 శుక్రవారము ఉదయం గం.10.30 ని. లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భ వ దీ య,

సెక్రటరీ (FAC).

నకలు: డిప్యూటీ మేయరు గారికి.
,, : అందరు అధికారులకు.
,, : కమీషనర్ గారి టేబుల్‌నకు.

**ది.24-04-2015న శుక్రవారం ఉదయం గం.10.30 ని.లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు**

| | | |
|---|---|---|
| 1/38 | -- | ధృవీకరించడమైనది. |
| 2/39 | -- | ఆమోదించడమైనది. |
| 3/40 | -- | సిబ్బందిని మూడు నెలలపాటు కొనసాగించుటకు, ఈ 3 నెలల కాలములోనే టెండర్ ప్రాసెస్ పూర్తిచేసి స్థాయీ సంఘుము వారి ముందుంచవలసినదిగాను, టెండర్లలో విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ లిమిట్స్‌లోని వారు మాత్రమే పాల్గొను నిబంధనతో తీర్మానించడమైనది. |
| 4/41 | -- | ఆమోదించడమైనది. |
| 5/42 | -- | ఆమోదించడమైనది. |
| 6/43 | -- | ఆమోదించడమైనది. |
| 7/44 | -- | ఆఫీసు సూచనను ఆమోదిస్తూ ఒక రోజులో మొత్తము 6 గంటలు పనిచేయవలసినదిగా తీర్మానించడమైనది. |
| 8/45 | -- | ఆమోదించడమైనది. |
| 9/46 | -- | ఆమోదించడమైనది. |
| 10/47 | -- | కార్యాలయ పరిశీలనకు వాయిదా వేయడమైనది. |
| 11/48 | | కార్యాలయ పరిశీలనకు వాయిదా వేయడమైనది. |
| 12/49 | | కార్యాలయ పరిశీలనకు వాయిదా వేయడమైనది. |
| 13/50 | | ఆమోదించడమైనది. |
| 1451 | | ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 15/52 | ఆమోదించడమైనది. |
| 16/53 | ఆమోదించడమైనది. |
| 17/54 | ఆమోదించడమైనది. |
| 18/55 | ఆమోదించడమైనది. |
| 19/56 | ఆమోదించడమైనది. |
| 20/57 | ఆమోదించడమైనది. |
| 21/58 | రికార్డు చేయడమైనది. |

| అదనపు అంశములపై తీర్మానములు | |
|---|---|
| 22/59 | ర్యాటిఫై చేయడమైనది. |
| 23/60 | ఆమోదించడమైనది. |
| 24/61 | రికార్డు చేయడమైనది. |
| 25/62 | జింఖానా గ్రౌండ్స్‌నందు నిర్వహించు మీటింగ్‌లు మరియు వివిధ కార్యక్రమములకు ఒక రోజుకు అద్దె రూ.10,000/-లు మరియు శానిటేషన్ ఛార్జీలు ఒక రోజుకు రూ.1,000/-లు.<br>ఆధ్యాత్మికపరమైన కార్యక్రమములకు ఒక రోజుకు అద్దె రూ.5,000/-లు మరియు శానిటేషన్ ఛార్జీలు ఒక రోజుకు రూ.1,000/-లుగా తీర్మానించడమైనది. |

జి. నాగరాజు,
అదనపు కమీషనర్ (జనరల్)
మరియు సెక్రటరీ (FAC),
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

సం./- కోనేరు శ్రీధర్,
మేయరు మరియు స్థాయీ సంఘు ఛైర్మన్,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

// నకలు //

సెక్రటరీ (FAC),
విజయవాడ నగరపాలక సంస్థ.

ఎజెండాలోని 21/58వ అంశమునకు అనుబంధము:- విజయవాడ నగరపాలక సంస్థ

ది30-03-2015 నుండి 04-04-2015వ తేదితో ముగియు వారాంతాపు జమా ఖర్చు వివరములు

| వివరములు | 30-03-2015 నాటి ప్రారంబ నిల్వ | ఆదాయం | మొత్తం | ఖర్చులు | 04-04-2015 నాటికి అంత్యనిల్వలు |
|---|---|---|---|---|---|
| | (.రూ.) | (రూ..) | (రూ..) | (రూ..) | (రూ..) |
| **1) జనరల్ ఫండ్స్** | | | | | |
| a) జనరల్ ఫండ్స్ | 239526504 | 35808656 | 275335160 | 143728599 | 131606561 |
| b) పి.యఫ్ అక్కౌంటు | 62088374 | 0 | 62088374 | 0 | 62088374 |
| c) ఎస్క్రో అక్కౌంటు - యుబిఐ | 10806 | 0 | 10806 | 0 | 10806 |
| d) ఎస్క్రో అక్కౌంటు - హడ్కో | 36347733 | 0 | 36347733 | 0 | 36347733 |
| 2) 13వ ఆర్థిక సంఘము | 163980167 | 0 | 163980167 | 0 | 163980167 |
| **3) ఇతరఫండ్లు** | | | | | |
| a) జక్కంపూడి లే అవుట్ | 36222890 | 0 | 36222890 | 0 | 36222890 |
| b) జె.యన్.యన్.యు.ఆర్.యం. | 218015288 | 0 | 218015288 | 0 | 218015288 |
| c) ఎడ్యుకేషన ఫండ్స్ | 33147710 | 0 | 33147710 | 0 | 33147710 |
| d) ఐఎల్‌సియస్‌ఫండ్స్ | 850945 | 0 | 850945 | 0 | 850945 |
| e) యం.పి.గ్రాంట్ ఫండ్స్ | 1433127 | 1123873 | 2557000 | 0 | 2557000 |
| f) ఎస్‌జెఎస్‌ఆర్‌వై ఫండ్స్ | 30532441 | 0 | 30532441 | 0 | 30532441 |
| g) పావలా వడ్డీ | 10402425 | 0 | 10402425 | 0 | 10402425 |
| h)బాలికా సమృధియోజనా | 67750 | 0 | 67750 | 0 | 67750 |
| i) రాజీవ్ పల్లెబాట | 1579405 | 0 | 1579405 | 0 | 1579405 |
| j) రే | 319927 | 0 | 319927 | 0 | 319927 |
| k) ఎపిడిపి | 7429433 | 0 | 7429433 | 0 | 7429433 |
| l) రోడ్డు గ్రాంట్ | 72588512 | 29220000 | 101808512 | 0 | 101808512 |
| m)స్టేట్ ఫైనాన్స్ కమీషన్ ఫండ్స్ | 26468406 | 0 | 26468406 | 599227 | 25869179 |

విజయవాడ నగరపాలక సంస్థ

ది 30-03-2015 నుండి 04-04-2015వ తేదితో ముగియు వారాంతాపు జమా ఖర్చు వివరములు

| వివరములు | 30-03-2015 నాటి ప్రారంబ నిల్వ | ఆదాయం | మొత్తం | ఖర్చులు | 04-04-2015 నాటికి అంత్యనిల్వలు |
|---|---|---|---|---|---|
| | (.రూ.) | (రూ..) | (రూ..) | (రూ..) | (రూ..) |
| n) లబ్ధిదారుల వాటా (జెఎన్ఎన్‌యుఆర్‌యం) | 26101000 | 0 | 26101000 | 150000 | 25951000 |
| o) జాతీయపట్టణ జీవనోపాది పధకము(NULM) | 1360000 | 0 | 1360000 | 0 | 1360000 |
| p) జాతీయ మత్య అభివృద్ధి నిధులు (NFDB) | 547108 | 0 | 547108 | 0 | 547108 |
| q) వృద్ధాప్య ఫించనులు | 389063 | 0 | 389063 | 0 | 389063 |
| r) సోలార్ పవర్ ప్యాక్ | 222404 | 0 | 222404 | 0 | 222404 |
| s) ఉడా కాలనీ పనులు | 13275653 | 0 | 13275653 | 0 | 13275653 |

| ది.30-03-2015 నుండి ది.04-04-2015వరకు జమా ఖర్చుల వివరముల పట్టిక | |
|---|---|
| జమలు | మొత్తం రూ. |
| పన్నులు | 25772065 |
| ఇతర పన్నులు | 10036591 |
| మొత్తం రూ. | **35808656** |
| | |
| **ఖర్చులు** | |
| ఉద్యోగుల జీతభత్యములు | 45056182 |
| టైం స్కేల్ ఉద్యోగుల జీతభత్యములు | 1565493 |
| డ్వాక్వా వేతనములు | 17995445 |
| రిటైర్మెంట్ బెనిఫిట్స్ | 20872504 |
| కాంట్రాక్టు ఉద్యోగుల వేతనములు | 1386478 |
| కాంట్రాక్టు వర్కు బిల్లులు | 4388474 |
| పి.ఆర్.ఓ.సెక్షన్ బిల్లులు | 10184 |
| సెక్రటరీ సెల్ బిల్లులు | 2685 |
| ఇన్కమ్ ట్యాక్సు | 218344 |
| ఇ.యస్.ఐ | 1667601 |
| ఇ.పి.యఫ్ | 10451622 |
| ఎల్.టి.సి.సి. హెచ్.టి.సి.సి చార్జీలు | 25330984 |
| సర్వీసు ట్యాక్సు | 3509906 |
| వెల్ఫేర్ అసోసియేషన్ | 1459233 |
| వాయిస్ సెక్షన్ బిల్లులు | 177188 |
| టెలిఫోన్ బిల్లులు | 319458 |
| ఆయిల్ బిల్లులు | 2813153 |
| కాంట్రాక్టు లేబర్ బిల్లులు | 1703519 |
| లేబర్ సెస్ | 59544 |
| కోపరేటివ్బ్యాంకు లోన్ రికవరీ | 4268035 |
| పోస్టల్ స్టాంపులు | 9000 |
| వ్యాట్ | 451462 |
| క్యూ.సి.చార్జీలు | 12105 |
| మొత్తం రూ. | **143728599** |

విజయవాడ నగరపాలక సంస్థ

ది 06-04-2015 నుండి 10-04-2015వ తేదితో ముగియు వారాంతాపు జమా ఖర్చు వివరములు

| వివరములు | 06-04-2015 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయం | మొత్తం | ఖర్చులు | 10-04-2015 నాటికి అంత్యనిల్వలు |
|---|---|---|---|---|---|
| | (.రూ.) | (రూ..) | (రూ..) | (రూ..) | (రూ..) |
| **1) జనరల్ ఫండ్స్** | | | | | |
| a) జనరల్ ఫండ్స్ | 131606561 | 112967856 | 244574417 | 89105300 | 155469117 |
| b) పి.యఫ్ అక్కౌంటు | 62088374 | 0 | 62088374 | 0 | 62088374 |
| c) ఎస్క్రో అక్కౌంటు - యుబిఐ | 10806 | 0 | 10806 | 0 | 10806 |
| d) ఎస్క్రో అక్కౌంటు - హడ్కో | 36347733 | 0 | 36347733 | 0 | 36347733 |
| 2) 13వ ఆర్థిక సంఘము | 163980167 | 0 | 163980167 | 0 | 163980167 |
| **3) ఇతరఫండ్సు** | | | | | |
| a) జక్కంపూడి లే అవుట్ | 36222890 | 0 | 36222890 | 549067 | 35673823 |
| b) జె.యన్.యన్.యు.ఆర్.యం. | 218015288 | 0 | 218015288 | 13614560 | 204400728 |
| c) ఎడ్యుకేషన్ ఫండ్స్ | 33147710 | 0 | 33147710 | 0 | 33147710 |
| d) ఐఎల్‌సియన్‌ఫండ్స్ | 850945 | 0 | 850945 | 0 | 850945 |
| e) యం.పి.గ్రాంట్ ఫండ్స్ | 2557000 | 0 | 2557000 | 546187 | 2010813 |
| f) ఎస్‌జెఎస్‌ఆర్‌వై ఫండ్స్ | 30532441 | 0 | 30532441 | 0 | 30532441 |
| g) పావలా వడ్డీ | 10402425 | 0 | 10402425 | 0 | 10402425 |
| h)బాలికా సమృధియోజనా | 67750 | 0 | 67750 | 0 | 67750 |
| i) రాజీవ్ పల్లెబాట | 1579405 | 0 | 1579405 | 0 | 1579405 |
| j) రే | 319927 | 0 | 319927 | 0 | 319927 |
| k) ఎసిడిపి | 7429433 | 0 | 7429433 | 0 | 7429433 |
| l) రోడ్డు గ్రాంట్ | 101808512 | 0 | 101808512 | 6944628 | 94863884 |
| m)స్టేట్ ఫైనాన్స్ కమీషన్ ఫండ్స్ | 25869179 | 0 | 25869179 | 0 | 25869179 |

విజయవాడ నగరపాలక సంస్థ

ది 06-04-2015 నుండి 10-04-2015వ తేదితో ముగియు వారాంతాపు జమా ఖర్చు వివరములు

| వివరములు | 06-04-2015 నాటి ప్రారంబ నిల్వ | ఆదాయం | మొత్తం | ఖర్చులు | 10-04-2015 నాటికి అంత్యనిల్వలు |
|---|---|---|---|---|---|
| | (.రూ.) | (రూ..) | (రూ..) | (రూ..) | (రూ..) |
| n) లబ్దిదారుల వాటా (జెఎన్ఎన్‌యుఆర్‌యం) | 25951000 | 0 | 25951000 | 0 | 25951000 |
| o) జాతీయపట్టణ జీవనోపాది పధకము(NULM) | 1360000 | 0 | 1360000 | 200000 | 1160000 |
| p) జాతీయ మత్య అభివృద్ధి నిధులు (NFDB) | 547108 | 0 | 547108 | 0 | 547108 |
| q) వృద్ధాప్య ఫించనులు | 389063 | 0 | 389063 | 0 | 389063 |
| r) సోలార్ పవర్ ప్యా క్ | 222404 | 0 | 222404 | 0 | 222404 |
| s) ఉడా కాలనీ పనులు | 13275653 | 0 | 13275653 | 0 | 13275653 |

| ది.06-04-2015 నుండి ది.10-04-2015 వరకు జమా ఖర్చుల వివరముల పట్టిక | |
|---|---|
| **జమలు** | మొత్తం<br>రూ. |
| పన్నులు | 95210563 |
| ఇతర పన్నులు | 17757293 |
| **మొత్తం రూ.** | **112967856** |
| **ఖర్చులు** | |
| ఉద్యోగుల జీతభత్యములు | 28382274 |
| గ్రాట్యూటి కమ్యుటేషన్ వగైరాలు | 16274178 |
| రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ | 960656 |
| కంటింజెంట్ వేతనములు | 347431 |
| కాంట్రాక్టు లేబర్ | 2186521 |
| కాంట్రాక్టు వర్కు బిల్లులు | 5020540 |
| ఇంజనీరింగ్ సెక్షన్ బిల్లులు | 66691 |
| పోలీసు శాఖ వారికి | 900000 |
| ఇన్‌కమ్ ట్యాక్సు | 589973 |
| సీనరేజి చార్జీలు | 788849 |
| ఇ.యస్.ఐ | 1566455 |
| ఇ.పి.యఫ్ | 6174381 |
| ఎ.పి.టి.సి.డెవలప్‌మెంట్ చార్జీలు | 48400 |
| ఆయిల్ బిల్లులు | 1323434 |
| హెల్త్ సెక్షన్ బిల్లులు | 619530 |
| లీగల్ చార్జీలు | 443970 |
| స్టేషనరీ బిల్లులు | 186200 |
| కన్‌సల్‌టెన్సీ చార్జీలు | 90000 |
| అద్దె వాహనముల చార్జీలు | 654464 |
| లేబర్ సెస్ | 32859 |
| బిల్డింగ్ ఫీజు రిఫండ్ | 138290 |
| ఇ.యం.డి. మరియు ఎఫ్.ఎస్.డి. డిపాజిట్టులు | 146245 |
| వ్యాట్ | 290426 |
| క్యూ.సి.చార్జీలు | 17776 |
| యు.బి.ఐ.లోన్ రికవరీ | 21595757 |
| గౌరవ మేయరు, డిప్యూటీ మేయరు మరియు కార్పోరేటర్లు యొక్క గౌరవ వేతనములు | 260000 |
| **మొత్తం రూ.** | **89105300** |

సం./- యం.వి. ప్రసాద్,
ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్,
నగరపాలక సంస్థ, విజయవాడ.

// నకలు //

సెక్రటరీ (FAC),
నగరపాలక సంస్థ, విజయవాడ.

ఎజెండాలోని 24/61వ అంశమునకు అనుబంధము:- విజయవాడ నగరపాలక సంస్థ

ది 13-04-2015 నుండి 18-04-2015వ తేదితో ముగియు వారాంతాపు జమా ఖర్చు వివరములు

| వివరములు | 13-04-2015 నాటి ప్రారంబ నిల్వ | ఆదాయం | మొత్తం | ఖర్చులు | 18-04-2015 నాటికి అంత్యనిల్వలు |
|---|---|---|---|---|---|
| | (.రూ.) | (రూ..) | (రూ..) | (రూ..) | (రూ..) |
| **1) జనరల్ ఫండ్స్** | | | | | |
| a) జనరల్ ఫండ్స్ | 155469117 | 29654323 | 185123440 | 61103371 | 124020069 |
| b) పి.యఫ్ అక్కౌంటు | 62088374 | 16663290 | 78751664 | 1873000 | 76878664 |
| c) ఎస్క్రో అక్కౌంటు - యుబిఐ | 10806 | 0 | 10806 | 0 | 10806 |
| d) ఎస్క్రో అక్కౌంటు - హడ్కో | 36347733 | 0 | 36347733 | 0 | 36347733 |
| 2) 13వ ఆర్థిక సంఘము | 163980167 | 0 | 163980167 | 0 | 163980167 |
| **3) ఇతరఫండ్సు** | | | | | 0 |
| a) జక్కంపూడి లే అవుట్ | 35673823 | 0 | 35673823 | 0 | 35673823 |
| b) జె.యన్.యన్.యు.ఆర్.యం. | 204400728 | 0 | 204400728 | 6134997 | 198265731 |
| c) ఎడ్యుకేషన్ ఫండ్స్ | 33147710 | 0 | 33147710 | 0 | 33147710 |
| d) ఐఎల్‌సియస్‌ఫండ్స్ | 850945 | 0 | 850945 | 0 | 850945 |
| e) యం.పి.గ్రాంట్ ఫండ్స్ | 2010813 | 998460 | 3009273 | 956560 | 2052713 |
| f) ఎస్‌జెఎస్‌ఆర్‌వై ఫండ్స్ | 30532441 | 0 | 30532441 | 0 | 30532441 |
| g) పావలా వడ్డీ | 10402425 | 0 | 10402425 | 0 | 10402425 |
| h) బాలికా సమృదియోజనా | 67750 | 0 | 67750 | 0 | 67750 |
| i) రాజీవ్ పల్లెబాట | 1579405 | 0 | 1579405 | 0 | 1579405 |
| j) రే | 319927 | 0 | 319927 | 0 | 319927 |
| k) ఎసిడిపి | 7429433 | 0 | 7429433 | 0 | 7429433 |
| l) రోడ్డు గ్రాంట్ | 94863884 | 0 | 94863884 | 246844 | 94617040 |
| m) స్టేట్ ఫైనాన్స్ కమీషన్ ఫండ్స్ | 25869179 | 0 | 25869179 | 0 | 25869179 |

| విజయవాడ నగరపాలక సంస్థ<br>ది 13-04-2015 నుండి 18-04-2015వ తేదితో ముగియు వారాంతాపు జమా ఖర్చు వివరములు | | | | | |
|---|---|---|---|---|---|
| వివరములు | 13-04-2015 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయం | మొత్తం | ఖర్చులు | 18-04-2015 నాటికి అంత్యనిల్వలు |
| | (.రూ.) | (రూ..) | (రూ..) | (రూ..) | (రూ..) |
| n) లబ్దిదారుల వాటా (జెఎన్ఎన్యుఆర్యం) | 25951000 | 49000 | 26000000 | 0 | 26000000 |
| o) జాతీయపట్టణ జీవనోపాది పధకము(NULM) | 1160000 | 0 | 1160000 | 0 | 1160000 |
| p) జాతీయ మత్య అభివృద్ధి నిధులు (NFDB) | 547108 | 0 | 547108 | 0 | 547108 |
| q) వృద్ధాప్య ఫింఛనులు | 389063 | 0 | 389063 | 0 | 389063 |
| r) సోలార్ పవర్ ప్యా క్ | 222404 | 0 | 222404 | 0 | 222404 |
| s) ఉడా కాలనీ పనులు | 13275653 | 0 | 13275653 | 0 | 13275653 |

| ది.13-04-2015 నుండి ది.18-04-2015వరకు జమా ఖర్చుల వివరముల పట్టిక | |
|---|---|
| **జమలు** | **మొత్తం<br>రూ.** |
| పన్నులు | 17366461 |
| ఇతరపన్నులు | 12287862 |
| **మొత్తం రూ.** | **29654323** |
| | |
| **ఖర్చులు** | |
| ఉద్యోగుల జీతభత్యములు | 29807840 |
| పెన్షన్ ఖర్చు | 26412896 |
| కాంట్రాక్టు లేబర్ | 1279485 |
| కాంట్రాక్టు వర్కు బిల్లులు | 1529252 |
| మట్టి ఖర్చులు | 150000 |
| డ్వాక్వా | 657220 |
| కాంట్రాక్టు ఉద్యోగుల వేతనములు | 87868 |
| వాయిస్ సెక్షన్ బిల్లులు | 1128810 |
| ఎక్స్‌గ్రేషియా | 50000 |
| **మొత్తం రూ.** | **61103371** |